


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం 21 జూలై 2025 3 పేజీలు







# బౌ..బౌ.. కుక్కలు..
# బాబోయ్ కోతులు..



- భయపడుతున్న జనాలు
- అడవులు, గుట్టలు ధ్వంసమవడంతో గ్రామాల్లోకి కోతులు..
- జనంపై ఎగబడుతున్న కుక్కలు
- దాడితో ఆసుపత్రుల పాలవుతున్న జనం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

పట్టణంతో పాటు పలు గ్రామాల్లో వీధి కుక్కలతో పాటు కోతుల సంచారం విపరీతంగా పెరిగిపోతుంది. ఒంటిరిగా వెళ్తున్న మహిళలు, చిన్నారులపై దాడి చేస్తున్నాయి. ముఖ్యంగా ఇటీవల కాలంలో గ్రామాలు, పట్టణాలు అని తేడా లేకుండా కోతులు రెచ్చిపోతున్నాయి. ఆహారం కోసం జనసంచార ప్రాంతాల్లోకి వచ్చి స్వైర విహారం చేస్తున్నాయి. సేద్యం పారిశ్రామిక అవసరాల కోసం అడవులు ధ్వంసం చేయడంతో అడవిలో జీవించా ల్సిన కోతులు గ్రామాల్లోకి వస్తున్నాయి. గ్రామాలపైకి గుంపులు గుంపులుగా వస్తున్న కోతులు ఇళ్లల్లో చొరబడుతూ జనాన్ని ఆగం చేస్తున్నాయి. (వివరాలు 2లో)

## బోనాల సంబరాల్లో పోచారం.. కాసుల.....

సూర్య బాన్సువాడ రూరల్




బాన్సువాడ పట్టణంలోని వివిధ కాలనీలో ఆదివారం ఘనంగా జరిగిన బోనాల సంబరాల్లో రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొన్నారు. బాన్స్వాడ పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం, జర్నలిస్ట్ కాలనీ, డబల్ బెడ్ రూమ్ కాలనీ, కోటిగల్లితో పా టు, వివిధ కాలనీలో జరిగిన బోనాల ఉత్సవాల్లో వారు పాల్గొన్నారు. బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటిపై పడిన విద్యుత్ స్తంభం...
### ప్రమాదాన్ని పట్టించుకునే వారే లేరు

సూర్య రెంజల్

గత మూడు రోజుల క్రిందట ఓ ఇంటిపై విద్యుత్ స్తంభం పడి ప్రమాదానికి బారిన ఉన్నప్పటికీ దానిని పట్టించుకునే వారే లేరని కుటుంబీకులు, కాలనీవాసులు వాపోయారు. రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో గల బీసీ కాలనీలో ఓ ఇంటిపై గత బుధవారం రోజున విద్యుత్ స్తంభం నేలకు ఒరిగి కాలనీలోని ఓ ఇంటి మెట్ల దాబా పై పడి ఉండడంతో కుటుంబీకులు బిక్కుబిక్కుమంటూ ప్రమాదం ఏ విధంగా వస్తుందని భయంతో జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అటువైపు వెళ్లే కాలనీ ప్రజలు కూడా భయాందోళనకు గురవుతున్నారు. గత మూడు రోజుల నుండి ట్రాన్స్కో అధికారు లకు చెప్పినప్పటికీ వారు పట్టించుకోకుండా ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా చూస్తు న్నారని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికా రులకు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపిన కూడా దానిని తొలగిం చకపోవడం, ప్రాణాలకు ముప్పు వాటిల్లే విధంగా చూస్తున్నారని కాలనీవాసులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని తొలగించి ప్రాణాలను కాపాడాలని కుటుంబీకులు, కాలనీ ప్రజలు కోరుతున్నారు.



# బౌ బౌ కుక్కలు. బాబోయ్ కోతులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కుక్కలతో పాటు వానరాల గుంపుతో పట్టణాలు, గ్రామాల్లో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. కోతులు చేస్తున్న అలజడితో ప్రశాంతత కోల్పోతున్నారు. మరో వైపు గ్రామ సింహాలుగా పిలవబడే శునకాలు సైతం గర్జిస్తున్నాయి. జనంపై ఎగబడుతూ గాయాలపాలు చేస్తున్నాయి. ఓ వైపు కోతులు మరోవైపు శునకాలు సృష్టిస్తున్న దాష్టీకాలతో పట్టణాలు పల్లెలు ప్రశాంతత కోల్పోయి పరేషాన్ లో పడుతున్నాయి.

## ..వీధుల్లో కుక్కలు - కోతుల స్వైర విహారం

పట్టణంతో పాటు పలు గ్రామాల ప్రజలు కంటిమీద కనుకులేకుండా జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఒకప్పుడు పల్లెటూర్లు అంటే ప్రతి ఇంట్లో పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు వాడవాడలో దర్శనమిచ్చేది. కానీ ఆధునిక ప్రపంచంలో రైతులు పంటల తీరును మార్చడంతో పశు సంపద తగ్గిపోయింది. పాడి పంటలు తగ్గాయి.నాటు కోళ్లు సైతం కనుమరుగవుతున్నాయి. ఎక్కడ ఏ వాడ చూసినా గుంపులు గుంపులుగా వానరాలు దర్శనమిస్తున్నాయి. మనుషులకు మానసిక ప్రశాంతత లేకుండా చేస్తున్నాయి. ఇంట్లో చొరబడి వంట పాత్రలను, సరుకులను ఎత్తుకెళ్తున్నాయి ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా మనుషులపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి.వందల్లో ఉన్న వీటి సంఖ్య వేల సంఖ్యను దాటిపోయినట్లుంది. మరోవైపు గ్రామాసింహాలుగా పిలవబడే శునకాలు ఒకప్పుడు గ్రామానికి కొత్తవారు వస్తే అరచి గోల చేసి సంకేతాలు ఇచ్చే శునకాలు ఇప్పుడు స్వంత ఊరు, పరాయి ఊరు అని తేడా లేకుండా జనం పై పడి గాయపరుస్తున్నాయి. చిన్నారులు వృద్ధులపై పడి గాయపరుస్తున్నాయి. వృద్ధుల పై పడి దాడి చేసి ప్రాణాలు తీసిన ఘటనలు సైతం కోకోల్లలు. కోతులకు తోడు ఊర కుక్కల బెడద పెరగడంతో జనం ప్రశాంతత కోల్పోతూ. ప్రమాదాల బారిన పడుతున్నారు. గాయాల పాలై ఆసుపత్రుల్లో చేరుతున్నారు.

## ...గుట్టల ధ్వంసంతో జనావాసాల్లోకి వానరాలు..

వ్యాపారం పేరుతో మానవుడు నియంత్రణ లేకుండా గుట్టలు, అడవులు ధ్వంసం చేయడంతో అడవుల్లో జీవనం సాగించే వానరాలు తమ ఆవాసాలను జనావాసాల్లోకి మార్చుకున్నాయి. సహజంగా అడవుల్లో చెట్లపై చేసే వింతలు విన్యాసాలు జనవాసాలపై చేస్తున్నాయి. అడవుల్లో కనపడని విచిత్ర వస్తువులు పరి స్థితులు జనావాసాల్లో కనపడటంతో వాటితో అవి విచిత్ర ధోరణిలో వ్యవహరిస్తున్నాయి. వానరాల వ్యవహారంతో జనజీవనానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. కోతుల బెడదతో రైతులు కూరగాయలను సాగు చేయడానికి జంకుతున్నారు. పంట చేలను పాడు చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడదతో గ్రామీణ ప్రాంతాల్లో చాలా వరకు కూరగాయల సాగు తగ్గిపోయింది.అవి చేసే వింత చేష్టలతో ఆస్తినష్టం పంటనష్టం జరుగుతుంది. ఇక గుంపులు గుంపులుగా గ్రామాల్లోకి ప్రవేశిస్తున్న కోతులు అవి గ్రామాన్ని వదిలి వెల్లే వరకు గ్రామంలో యుద్ధ వాతావరణమే ..ఎప్పుడు ఎలా దాడి చేస్తాయో అని జనాలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## ....రెచ్చిపోతున్న శునకాలు

గ్రామ సింహాలుగా పిలవడే శునకాలు ఇప్పుడు రెచ్చిపోతున్నాయి. రోడ్లపై పడవేస్తున్న చికెన్,మటన్, చేపల వ్యర్థాలను తిని జనం పై పడి పీక్కు తింటున్నాయి. కర్రలతో కొట్టినా వదలకుండా గాయపరుస్తున్నాయి. ఒకప్పుడు గ్రామానికి రక్షణగా ఉన్న శునకాలు రెచ్చిపోతు జనాన్ని గాయపరచడంతో జనం ప్రశాంతత కోల్పోయి పరేషాన్ అవుతున్నారు. కోతులు, శునకాల నుంచి కాపాడాలని వేడుకుంటున్నారు.

# ముత్యాల పోచమ్మకు బోనం ఎత్తిన ఎల్లారెడ్డి ప్రజలు

**- ముత్యాల పోచమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**


**- మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటి నుండి ఫలహారం బండి ఆలయం వద్దకు తరలింపు**

**- బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్మోహన్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఆషాడ మాసంలో జరుగుతున్న బోనాల పండుగలో భాగంగా ఆఖరి ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి లో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. బోనాల పండుగ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటి నుండి గొర్రె పొట్టేళ్లతో పలహారం బండి బోనాలు గౌడ్స్ గల్లి నుండి కళాకారుల నృత్యాలు పోతరాజుల విన్యాసాలు స్థానిక డైలీ మార్కెట్ ను మీదుగా గాంధీ చౌక్ చేరుకొని అక్కడి నుండి ప్రధాన రహదారి మీదుగా భారీ జన సందడితో వివిధ రకాలైన బ్యాండ్ మేళాల తో, డప్పు సప్పులతో మహిళలు తలపై బోనాలు పెట్టుకొని అమ్మ ల గన్న ముత్యాల పోచమ్మ తల్లి మా ఊరిని కాపాడు తల్లి అంటు అనేక రకాలుగా తల్లిని వేడుకుంటూ ముందుకు కదిలారు, హైదరాబాద్ నుండి తరలి వచ్చిన కళాకారుల విన్యాసాలు చూపర్లను ఇట్టే ఆకట్టుకున్నాయి ఆ విన్యాసాల మధ్య ఎమ్మెల్యే మదన్మోహన్ అమ్మను తలుచుకుంటూ నృత్యం చేశారు ఆయనతోపాటు లంకలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతల శంకర్ నేత కురుమ సాయిబాబా తదితరులు నృత్యాలు చేశారు అనంతరం వాహనాన్ని ఎక్కి ప్రజలకు బోనాలు ఎత్తిన మహిళలకు చేతులెత్తి అభివాదాలు చేశారు, ఇలా ముత్యాల పోచమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల కార్యక్రమాన్ని చూడడానికి స్థానిక చుట్టుపక్కల గ్రామాల నుండి ఆదివారం ఎల్లారెడ్డి కి తరలి వచ్చారు, ఎటు చూసినా జనాలు ఆడుతూ పాడుతూ గంతులు వేశారు ప్రజలు బోనాల పండుగ వద్ద కళాకారులు విచిత్రమైన వేషధాంణలతో వారు చేసే విన్యాసాలకు ప్రజలు సంబరపడ్డారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటి నుండి ఆలయం వద్దకు ప్రత్యేక వాహనంలో ఎమ్మెల్యే మదన్మోహన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ప్రాథమిక సహకార సంఘం ఎల్లారెడ్డి ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా చింతల శంకర్ నేత , తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ప్రజలకు అభివాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పదాధికారులు ప్రజలు వివిధ మండలాల నుంచి వచ్చిన మండల అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పిట్ల శ్రీధర్‌ను అభినందించిన పోచారం

**సూర్య -బాన్సువాడ రూరల్**



జాతీయ వడ్డెర సంఘం జాతీయఅధ్యక్షులుగా నియమితులైన పిట్ల శ్రీధర్ ను రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఆదివారం పిట్ల శ్రీధర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. వారిని శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి పిట్ల శ్రీధర్ ను ఆత్మీయ ఆలింగనం చేసుకుని హర్షం వ్యక్తం చేశారు. తనకు అత్యంత సన్నిహితుడు, శిష్యుడైన పిట్ల శ్రీధర్ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం గర్వించదగ్గ విషయం అన్నారు. నియమనిబంధనలతో,అంచెలంచెలుగా ఎదుగుతున్న శ్రీధర్ మరిన్ని ఉన్నత శిఖరాలు ధిరోహించాలనిఆకాంక్షించారు.ప్రజాసేవలో పాల్పంచుకుంటున్న శ్రీధర్ , జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడుగా సంఘం ఉన్నతికి కృషి చేయాలని కాసుల బాలరాజ్ సూచించి, అభినందించారు. కార్యక్రమం లో మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మెన్ గంగాధర్, సొసైటీ చైర్మెన్ కృష్ణారెడ్డి, నాయకులు గోపాల్ రెడ్డి , ఎజాస్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నార్ల సురేష్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గురు వినయ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నార్ల రవీందర్ , మాజీ కౌన్సిలర్ లింగం, అజీమ్ , నర్సన్న చారి, విద్యార్థి నరేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.,

## ఊరడమ్మ ఆలయాన్ని దర్శించుకున్న మాజీ వైస్ ఎంపీపీ.నునుగొండ శ్రీనివాస్..

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నీ ఊరు నడి మధ్యలో ఊరును ఎల్లవేళలా కాపాడే ఊరడమ్మ ఆలయాన్ని బోనాల పండుగ సందర్భంగా ఆదివారం మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎడ్ల కిషన్, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా నునుగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణానికి నడి మధ్యలో వెలసిన పురాతన ఆలయం ఊరడమ్మ అంటే ఊరును ఎల్లవేళలా కాపాడుతూ అర్ధరాత్రి పూట ఊరుకు ఎలాంటి ఆపద రాకుండా కాపాడే తల్లి ఊరడమ్మగా ఎల్లారెడ్డి పట్టణంలో వెలసింది అప్పట్లో ఘనంగా పూజలందుకుంటుండేది. రాను రాను ప్రజలు పట్టణాలకు తరలి వెళ్లడంతో ఆలయం కొద్ది కొద్దిగా శిథిలంగా మారిపోవడం జరుగుతుంది ఈ ఈ ఊరడమ్మ ఆలయాన్ని ఒక రాతి కట్టడం తో అప్పట్లో గస్తీ కొరకు కట్టిన(బురుజు) లాంటిది దాని కింద ఊరడం మానే గ్రామ దేవతను అందులో ప్రతిష్టించారు అప్పటినుండి ఊరును కాపాడే ఊరడమ్మగా వెలిసింది, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకువెళ్లి బాగు చేయించడానికి ప్రయత్నిస్తాను అని అన్నారు ఆయన వెంట కోఆప్షన్ మెంబర్ ఎడ్ల కిషన్, సల్ల రామచందర్ పటేల్, గాండ్ల పాపన్న, కడపల గుండన్న తదితరులు పాల్గొన్నారు

## కల్తీకల్లు పేరిట ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను ఆపాలి

**- జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కల్తీకల్లు విక్రయిస్తున్నారని గౌడ కులస్తులపై ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను ఆపాలని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మద్యం మాఫియా కు తలోగ్గి కులవృత్తిని నిర్వీర్యం చేయవద్దన్నారు. కల్తీ జరిగితే చర్యలు తీసుకోవాల న్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో గెలవడానికి మేనిఫెస్టోలో పెట్టిన విధం గా ఐదు ఎకరాల స్థలం,డ్రిప్ సౌకర్యం కల్పించి ఈత చెట్లను పెంచే విధం గా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్,నాయకులు ఇందూరి సిద్ధ గౌడ్, కర్రోల్ల శేఖర్ గౌడ్ , బొంబోతుల సురేష్ గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్,బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జ్ఞాన సరస్వతి బాసర క్షేత్ర విలసిత

**సూర్య బాల్కొండ**

శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము సరస్వతి స్తూప, కోటి పార్థివ లింగస్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మరియు శ్రీ మేథాదక్షిణామూర్తి మందిరము. కోటిపా బిల్వార్చన, భూద సంకల్ప పూజ, సామూహి కలలితా సహస్రనామ పారాయణము ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమం ఆదివారము రోజున కావున ఇట్టి కార్యక్రమములో పాల్గొనడం జరిగింది. ఉదయము 11 నుండి సాంస్కృతిక



కార్యక్రమములు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గడించిన సాంస్కృతిక ధార్మిక సంస్థల వ్యవస్థాపకులుఉత్తమ సాంస్కృతిక నాట్య పురస్కార గ్రహీతలు శివం డాన్స్ అకాడమీ బాల్కొండ. వ్యవస్థాపక అధ్యక్షులు నాట్యాచార్యులు శ్రీ గుజరాతి స్వాతి వారి శిష్యబృందంచే నృత్య కళార్చన కళాకారుల పేర్లు ఆధ్యా, శ్రీ హన్విక, జిగీషా, సాత్విక, సహస్ర, నిత్యశ్రీ, శివ సహస్ర, కీర్తన, మనుశ్రీ. వినయ శ్రీ. శ్రావిక, మనస్విని, దుర్గాభవాని, అగ్రతి, హన్విశ్రీ.పాల్గొని ప్రశంశలు అందుకోవడం జరిగింది.

## ఆలయ నిర్మాణానికి విరాళం

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో గల సేవాలాల్, జగదాంబ ఆలయ నిర్మాణానికి ఆదివారం లింగంపేట్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబోగడ భీమ్రావు 50 బస్తాల సిమెంటును విరాళంగా ఇచ్చినట్లు బంజారా మండల అధ్యక్షుడు దేవదాస్ తెలిపారు. ఈ సందర్భంగా భీంరావు మాట్లాడుతూ ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలు కావున వాటి నిర్మాణానికి విరాళం ఇయ్యడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆలయ నిర్మాణంలో నాకు అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాని తెలిపారు. అనంతరం బంజారా మండల కమిటీ సభ్యులు భీమ్రావుకు శాలువాతో సత్కరించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బండారి వెంకట్ రెడ్డి,కృష్ణ, జగ్య నాయక్,శర్మ పంతులు,రాజు, సాయిలు,బంజారా నాయకులు గన్ను నాయక్, మోతిలాల్,సర్వన్,నాణ్య నాయక్,బద్రు తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

**సూర్య,బీర్కూర్**



కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగని బీర్కూరు మండల కేంద్రంలో నిర్వహించారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని గ్రామాల్లో దేవతలకు భాజా భజంత్రీలతో కుల సంఘాల ఆధ్వర్యంలో నైవేద్యాలు సమర్పించారు. మహిళలు మరియు చిన్నారులు డోలు చప్పులతో డీజే, ఆటపాటలతో నెత్తిన బోనమెత్తుకుని అమ్మవారికి బోనాలను సమర్పించి గ్రామ దేవతలను దర్శించుకున్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు అధికముగా పండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గాండ్ల తిలకేశ్వర సంఘం అధ్యక్షులు సంతోష్ కుమార్, కార్యదర్శి శ్రీకాంత్, కుల పెద్దలు రమేష్, రఘు, గంగాధర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం


**సూర్య- బాన్సువాడ రూరల్**



బాన్సువాడ ప్రెస్ క్లబ్అధ్యక్షుడు బైరి సుధాకర్ గౌడ్ ను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఆదివారం బాన్సువాడ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద రెండవసారి బాన్సువాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన సుధాకర్ గౌడ్ ని శాలువా, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో బాన్సువాడ గౌడ సంఘం నాయకులు గడ్డమీద సతీష్ గౌడ్, రామా గౌడ్, నరేష్ గౌడ్, గౌడ కులస్తులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కృష్ణ మందిరం నూతన అధ్యక్షునిగా శివాజీ రావు ఎన్నిక మచాలే బాబాకు ఘన సన్మానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో అశోక్ నగర్ కాలనీలో కృష్ణ మందిర్ పీఠాధిపతి అధ్యక్షతన ఆలయ నిర్వహణ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు గత కొంతకాలంగా పీఠాధిపతి మచాలే బాబా అనారోగ్యంతో ఉండడంతో ఆలయ నిర్వహణ బాధ్యతలను యువకు లతో కమిటీ ఏర్పాటు చేసి అప్పగించారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో మచాలే బాబాకు ఘనంగా శాలువా తో సన్మానించారు. ఆయనతోపాటు ఆయన శిష్యుడు శాస్త్రి బాబును కూడా సన్మానించారు. నూతనంగా ఏర్పడిన కమిటీ కి అధ్యక్షునిగా వజీర్ శివాజీ రావును ఎన్నుకున్నారు. కమిటీ ఉపాధ్యక్షులుగా రామచంద్రం భూమ్ రావు కార్యదర్శిగా గంగాధర్ సంయుక్త కార్యదర్శిగా సూరజ్ కరణ్ సుధా కర్ రావు కోశాధికారిగా మధుసూదన్ రావు ను ఎన్నుకొన్నారు. ఈ కమిటీ కి ముఖ్య సలహాదారులుగా పడిగేల రాజేశ్వర రావు హరా లేసుధాకర్ రావు ముకుందరావు తో పాటు 15 మందితో ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న నిర్మాణ కమిటీ యధావిధిగా కొనసాగు తుందని శివాజీ రావు తెలిపారు.

### అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణంలోని పోచమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తానని ప్రజలందరూ క్షేమంగా ఉండాలని అమ్మవారు అండదండలు ప్రజల అందరిపై ఉండాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే సురేందర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంబడి ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట లింగంపేట మండలాల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి దాతల విరాళాలు అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామ మందిర నిర్మాణానికి ఆదివారం తాడువాయి మండలంలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి 25 వేల రూపాయలు, ఏనుగు ప్రభాకర్ రెడ్డి 21 వేల 116 రూపాయలు, రెడ్డిగారి మధుసూదన్ రెడ్డి 25వేల 116 రూపాయలు, రామ్ రెడ్డి 25 వేల 116 రూపాయలు, బిక్కనూర్ కు చెందిన చల్ల మల్లేశం 11 వేల116 రూపాయలు, తుమ్మ రమేష్ 11వేల రూపాయల విరాళాలను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామా భివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, సందుగారి రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్, రెడ్డిగారి రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఉరివేసుకొని వ్యక్తి మృతి


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఆర్థిక ఇబ్బందుల అదృష్ట ఉరివేసుకొని సుమారు 56 సంవత్సరాల వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. నిన్న రాత్రి కామారెడ్డి మండలం శబ్దిపూర్ గ్రామానికి చెందిన రేకులపల్లి కృష్ణారెడ్డి తండ్రి గంగారెడ్డి, వయస్సు 56 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం అను వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో తన ఇంట్లోనే ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని మరణించినాడు. ఇట్టి విషయం పై ఇతని భార్య లక్ష్మి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని, విచారణ ప్రారంభించడం జరిగిందని దేవునిపల్లి పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

## బోనాల పండుగ సందర్భంగా ఎమ్మెల్సీ కవితని కలిసిన తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సంపత్ గౌడ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



హైదరాబాద్ లోని ఆదివారం బోనాల పండుగ సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ని బంజారా హిల్స్ లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బోనాల పండగ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ జాగృతి ఆధ్వర్యంలో యువత ను బోనాల పండుగ సందర్భంగా చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చి ంది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జాగృతి సభ్యులు పాల్గొని జలుబు దిశగా పయనించాలని సందర్భంగా సూచించారు. జాగ్రత్త నుంచి టిఆర్ ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# పెద్దమల్లారెడ్డిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-91 సంవత్సరపు పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. 35 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం పాఠశాలకు తమవంతుగా అన్ని విధాలుగా ఆర్థిక సహాయం అందజేస్తామని పాఠశాల పూర్వ వైద్యార్థులు చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు